క్లుప్తంగా

గద్దర్‌పై కవిత రాసిన యువకుడు

బోథ్: గద్దర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు గద్దర్‌పై కవిత రాశాడు. గజ్జకట్టి ఆడితివి.. గళం ఎత్తి పాడితివి. నువు లేకపోవడంతో డప్పు చిన్నబోయిందంటూ రాసిన కవిత అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రశాంత్‌ను స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.

ఓటరు నమోదును వేగవంతం చేయండి



ఈవీఎంను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

బోథ్: ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయంలో అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఈవీఎంను పరిశీలించారు. డిప్యూటీ తహసీల్దార్ రాథోడ్ ప్రకాశ్, సిబ్బంది ఉన్నారు.

దళితబస్తీ భూములు కేటాయించాలి



వినతిపత్రం అందజేస్తున్న మండలవాసులు

కైలాస్‌నగర్: పేదలకు దళితబస్తీ పథకం కింద వ్యవసాయ భూములు కేటాయించి ఆదుకోవాలని భీంపూర్ మండల దళిత మహిళలు కోరారు. బుధవారం బీజేపీ నాయకులు దేవారెడ్డి, రాకేశ్‌యాదవ్, ప్రవీణ్ రెడ్డి, గజానన్‌లతో కలిసి ఆర్డీవో స్రవంతికి వినతిపత్రం అందజేశారు. మండలంలో సెంటు భూమిలేని ఎస్సీ నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని, అర్హులైన ఎస్సీలకు కాకుండా ఇతర నియోజకవర్గంలోని వారికి కేటాయిస్తున్నారని ఆరోపించారు. వెంటనే అసలైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కార్డన్‌సెర్చ్



గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ

ఇచ్చోడ: శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కార్డన్‌సెర్చ్ నిర్వహించినట్లు ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని సిరిచెల్మలో తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తనిఖీ చేపట్టారు. వాహనాలకు తప్పనిసరిగా ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. సరియైన పత్రాలు లేకుండా వాహనాలు నడపవద్దన్నా రు. 43 బైక్‌లు, 9 ఆటోలు, ఒక్క జీపును సీజ్ చేసి ఇచ్చోడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇందులో ఇచ్చోడ, గుడిహత్నూర్, నేరడిగొండ, సిరికొండ ఎస్సైలు నరేశ్, ఇమ్రాన్, సాయన్న, శ్రీకాంత్, ఇచ్చోడ సెకండ్ ఎస్సై ఆనందసాగర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

బోథ్: స్వరాష్ట్రంలో అన్నివర్గాలకు న్యాయం జరుగుతోందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. బుధవారం పొచ్చెర క్రాస్‌రోడ్డు వద్ద సాయి ఫంక్షన్ హాల్‌లో 62 మంది బీసీ లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పున చెక్కుల రూపంలో అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 300 మంది బీసీలకు బీసీబంధు అందిందన్నారు. అనంతరం 30 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు రాజలింగు, జెడ్పీటీసీ సంధ్యారాణి, సర్పంచ్ సురేందర్, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆదిలాబాద్‌రూరల్: ఇటీవల వాగులో గల్లంతై ప్రాణాలు కోల్పోయిన చాందా(టి) గ్రామానికి చెందిన రైతు దశరథ్ కుటుంబానికీ సీపీఎం నాయకులు రూ. రూ.5వేలు ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, బండి దత్తాత్రి, భొజ్జ ఆశన్న, గంగన్న, లింగాల చిన్నన్న, రేంజర్ల ప్రవీణ్, గంగారాం పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన మాడెపు చిన్నగంగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ అనిల్‌జాదవ్ బుధవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు జహీర్, దేవేందర్ రెడ్డి, ఆదుముల భూషణ్, పాల శంకర్, అల్లూరి నవీన్, సుభాష్‌గౌడ్, షేక్ ఫయ్యాజ్, ఆడెపు శ్రీకాంత్, రామకృష్ణ, తెడ్డు అశోక్, కార్తీక్, నరేందర్, రామకృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.



ఇచ్చోడ: ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు



జైనథ్: నివాళులర్పిస్తున్న ఆదివాసీలు



తాంసి: జెండా ఆవిష్కరిస్తున్న భీంపూర్ జెడ్పీటీసీ



ఇంద్రవెల్లిలో..

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

ఆదిలాబాద్ జిల్లాలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసీ గ్రామాల్లో జెండా ఆవిష్కరించారు. నాయకులు, అధికారులు కుమురం భీం చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, హక్కుల కోసం ఐక్యం పోరాడాలని పలువురు నాయకులు పిలునిచ్చారు. – సాక్షి, నెట్‌వర్క్



నార్నూర్: నినాదాలు చేస్తున్న ఆదివాసీ నాయకులు



సిరికొండ: పూజలు చేస్తున్న నాయకులు



గుడిహత్నూర్: నివాళులర్పిస్తున్న ఆదివాసీలు



బజార్‌హత్నూర్: పాల్గొన్న గిరిజనులు



బేలలో..



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ



బోథ్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాపురావు

జైనథ్: మండలంలోని బెల్గాం, మార్గూడ, జామ్ని గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. కుమురం భీం చిత్రపటానికి నివాళులర్పించారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, కుమరం భీం విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కుంర కోటేశ్వర్, జాలై జాకు, అత్రం మహేందర్, మెస్రం దేవురావు, గూడెం పటేళ్లు, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: లింగట్లలో కుమురంభీం విగ్రహానికి జెడ్పీటీసీ అనిల్ జాదవ్, నేరడిగొండ పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిషోర్‌సింగ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో ఆదివాసీ భవనం వద్ద జెండా ఆవిష్కరించారు. వాంకిడి సర్పంచ్ ఆడిగం రాజు, ఆదివాసీ నాయకపోడ్ మండల అధ్యక్షుడు పెరమండ్ల గంగాధర్, రాయిసెంటర్ సార్‌మెడి ఆత్రం సోనేరావు, పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండల కేంద్రంతో పాటు మల్కాపూర్, సీతాగోంది, వైజాపూర్, మాన్కాపూర్ గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. కుమురం భీం విగ్రహాలకు నివాళులర్పించారు. జవహర్‌నగర్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావ్ మొకాశి, రాయిసిడం జంగు, ఉయిక లక్ష్మణ్, సెడ్మకి భీంరావ్, ఆత్రం ప్రభాకర్, నీలాదేవి, భీంరావ్, జయరాం, భరత్ పాల్గొన్నారు.

బోథ్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఎంపీపీ తుల శ్రీనివాస్, బీజేపీ నాయకులు సాకటి దశరథ్‌తో పాటు ఆదివాసీ నాయకులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సొనాలలో ఐటీడీఏ డైరెక్టర్ మెస్రం భూమన్న, సార్‌మెడీ లక్ష్మణ్, సర్పంచ్ మారుతి నివాళులర్పించారు.

తాంసి: తాంసి మండలంలోని అంబుగాంలో కుమురం భీం విగ్రహానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. భీంపూర్ మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, ఎంపీపీ రత్నప్రభ సంతోష్, నాయకులు భరత్, భీంపూర్ సర్పంచ్ లింబాజీ, అనిల్, పురుషోత్తం, పాండ్‌రంగ్, అన్ను పటేల్, శంకర్ పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తాలో కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను మండల రాయిసెంటర్ అధ్యక్షుడు కొరంగే సోనేరావు ఆవిష్కరించారు. నాయకులు ఆడ శంకర్, నైతం సీతరాం, నందకుమార్, సర్పంచ్ కొరంగే జంగ్‌షా, పెందుర్ రాందాస్, మెస్రం బాజీరావు, కొడప భీంరావు, వేడ్మ ఫత్రు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలో గోండ్‌గూడ నుంచి సంప్రదాయ వాయిద్యాలు వాయిస్తూ.. ఆదివాసీ స్మరక జెండా వరకు ర్యాలీ నిర్వహించారు. న్యాయమైన హక్కుల సాధనకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు అన్నారు. ఎంపీపీ పోటే శోభాబాయి, జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, సర్పంచ్ కోరెంగా గాంధారి, గోండ్‌గూడ పటేల్ మడావి ఇంద్రు, చహకటి నాగోరావ్, కుడ్మేత గోద్రు, సోయం రాందాస్, అంకుష్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండలంలోని బజార్‌హత్నూర్, జాతర్ల, చింతలసాంగ్వీ, అనంతపూర్, దేగామ, వర్తమన్నూర్, పిప్రి గ్రామాల్లో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జల్కే పాండురంగ్, నైతం రమేశ్, సుదర్శన్, కృష్ణరావ్, కానిందే రాజారాం, చంద్రశేఖర్, పరచ సాయన్న, జంగుబాబు, రాజేశ్వర్, మాన్కు పాల్గొన్నారు.

నార్నూర్: నార్నూర్, గాదిగూడ మండలంలో కుమురంభీం విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడపం నాగోరావు, గ్రామ పటేల్ మెస్రం రూప్‌దేవ్ పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఉర్వేత రూప్‌దేవ్, తుడుందెబ్బ నాయకులు కనక ప్రభాకర్, మెస్రం మానిక్‌రావు, ఈశ్రు, కొట్నాక్ నాగోరావు పాల్గొన్నారు.

- గాదిగూడ మండలంలోని లోకారి(కె)లో, మండల కేంద్రంలోని కుమురం భీం చౌక్ వద్ద భీం విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మెస్రం దేవురావు, లోకారి సర్పంచ్ మాడవి చంద్రహరి, మెస్రం భీంరావు, జెడ్పీటీసీ గంగుబాయి సోము పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని తుడుందెబ్బ నాయకులు ఘనంగా నిర్వహించారు. భారీ ర్యాలీ నిర్వహించి, గాంధీచౌక్‌లోని కుమురం భీం జెండాకు పూజలు చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండలాధ్యక్షుడు కుంరం యాదవ్‌రావు, పాండు, అమృత్‌రావు, అనిల్, దత్తు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ఆదిలాబాద్: ఆర్టీసీ మంచిర్యాల ఆర్టీసీ డిపోలో జరిగిన ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన ఆదిలాబాద్ డిపోకు చెందిన కండక్టర్ బాతూరీ గంగారం కుటుంబానికి యాజమాన్యం అండగా నిలిచింది. బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి మంజూరైన రూ. 40 లక్షల బీమా చెక్కును బ్యాంకు అధికారులు, ఆదిలాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సాల్మన్ రాజ్ ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ వ్యవస్థపై అవగాహన

ఉట్నూర్‌రూరల్: కుటుంబాలను సమర్థవంతంగా నిర్వహించే బాధ్యత మహిళలపైనే ఉంటుందని బ్రహ్మకుమారీస్ మహిళ విభాగం అధ్యక్షురాలు బీకే శ్రీలత బహేన్ అన్నారు. బుధవారం చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కుటుంబ వ్యవస్థపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పాదిల అనిత, లక్ష్మి బహేన్, కృష్ణవేణి బహేన్, సరళ బహేన్, పుష్ప బహేన్, భద్ర బ్రదర్, రాథోడ్ బాబులాల్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంబురాలు

కైలాస్‌నగర్: రేషన్ డీలర్లకు ప్రభుత్వం కమీషన్ పెంచడంతో పాటు కారుణ్య నియమాకాలకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తు రేషన్ డీలర్లు బుధవారం సంబురాలు జరుపుకున్నారు. వినాయక్‌చౌక్‌లో కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించిందన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణ

ఇచ్చోడ: ధర్మసామాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారధన్ మహరాజ్ చేసిన పదివేల కిలో మీటర్ల పాదయాత్ర ఒక చరిత్రాత్మకమని నాయకులు పొనకంటి ఆశన్న, దర్శనల అశోక్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు గసకంటి లక్ష్మణ్, భూమన్న పాల్గొన్నారు.

గుండెపోటుతో కళాకారుడు మృతి

తాంసి: మండలంలోని గోట్కూరి గ్రామానికి చెందిన తబలా కళాకారుడు నారాయణ బుధవారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందాడు. తబలా కళాకారుడిగా జిల్లా వ్యాప్తంగా జరిగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భజన బృంద కార్యక్రమాల్లో పాల్గొని మంచి గుర్తింపు పొందాడు. అతడి మృతి పట్ల సంతాపం తెలిపారు. అంత్యక్రియల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మె విరమణ

ఇచ్చోడ: గత 28 రోజుల నుంచి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు బుధవారం సమ్మె విరమించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సమ్మతించడంతో సర్పంచ్ చౌహాన్ సునీత, ఉప సర్పంచ్ లోక శీరిష్‌రెడ్డిలు కార్మికులకు నిమ్మరసం ఇచ్చి సమ్మె విరమింపజేశారు.

‘గృహలక్ష్మి పథకం పేరిట మోసం’

ఆదిలాబాద్: గృహలక్ష్మి పథకం పేరిట బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. మద్యం దుకాణాల టెండర్లకు 15 రోజులు గడువు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, గృహలక్ష్మి పథకానికి కేవలం రెండు రోజులు మాత్రమే సమయం ఇచ్చిందన్నారు. ప్రభుత్వానికి మద్యం మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదని ఎద్దేవా చేశారు. ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల దరఖాస్తుకు ఐదు రోజుల సమయం పడుతుందన్నారు. గృహలక్ష్మి దరఖాస్తుల గడువు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జోగు రవి, చిలుకూరి జ్యోతి రెడ్డి, ధోని జ్యోతి, లాలామున్న, ఆకుల ప్రవీణ్, సోమ రవి, మహేందర్, దయాకర్ ముకుంద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాయల్ శంకర్

దరఖాస్తు గడువు పెంచాలి

ఆదిలాబాద్: గృహలక్ష్మి పథకానికి మూడు రోజుల సమయమే ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో బుధవారం మాట్లాడారు. మద్యం షాపులకు 15 రోజుల గడువు ఇచ్చిన ప్రభుత్వం, ఇంటి నిర్మాణం దరఖాస్తుకు మూడు రోజులే సమయం ఇవ్వడం సరికాదన్నారు. గడువు 15 రోజుల వరకు పెంచాలని కోరారు. సమావేశంలో నాయకులు సంతోష్ కొత్తపెల్లి, సతీశ్‌రెడ్డి, సతీశ్, కాంత, భాగ్యలక్ష్మి, సబ్దార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బేల: గృహలక్ష్మీ దరఖాస్తులకు గడువు పెంచాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సిడాం వామన్‌కు వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది ఏళ్లుగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని, రేషన్ కార్డులు లేని వారికి సైతం గృహలక్ష్మీ పథకం దరఖాస్తుకు అవకాశం ఇవ్వాలని కోరారు. మద్యం పాలసీ దరఖాస్తుల కోసం 15రోజుల గడువు ఇచ్చిందని, ఇళ్ల మంజూరులో మూడు రోజులే గడువు ఇవ్వడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో తాక్రే సందీప్, కొడే ప్రదీప్, పోత్రాజ్ నవీన్, ధర్నే జీవన్, వామన్ పాల్గొన్నారు.

749 గృహలక్ష్మి దరఖాస్తులు

తాంసి: భీంపూర్ మండలంలో బుధవారం గృహలక్ష్మి పథకానికి 749 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ హరిదాస్ తెలిపారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి దరఖాస్తు చేసుకొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కైలాస్‌నగర్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని రిటైర్డు సెక్షన్ సూపరింటెండెంట్ బాల కిషన్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం అనుకుంటలోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి నారాయణ రెడ్డి, అధ్యాపకులు వినోద్, సుధాకర్, వకుల, ప్రియాంక పాల్గొన్నారు.

తాంసి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మెరి మిట్టి మెరి దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ సంతోష్, అధ్యాపకులు రమణరెడ్డి, దేవేందర్, మల్లేశ్ పాల్గొన్నారు.

బోథ్: మేరీ మాటి మేరీ దేశ్‌లో భాగంగా బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ, జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు బుధవారం మంద బోగడ, ఖండిపల్లే, ధన్నూర్(కె) గ్రామాల్లో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రభుత్వ ఉపాధ్యాయులు సాగర్, ప్రోగ్రాం అధికారులు ప్రవీణ్ రెడ్డి, దీప, కార్తీక్, అధ్యాపకులు ముత్యం, సతీష్, స్వామి, మహేశ్, ప్రసాద్ పాల్గొన్నారు

తలమడుగు: ప్రతిఒక్కరూ గ్రామాలలో మొక్కలు నాటి సంరక్షించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లింగన్న, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమేశ్ అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మొక్కలు నాటారు.

‘పార్టీలకతీతంగా పని చేయాలి’

ఆదిలాబాద్‌టౌన్: నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ పార్టీలకతీతంగా పనిచేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని సత్కరించి అభినందనలు తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అనేక ఫలాలు పొందుతున్నామని, కైలాస్‌నగర్‌లోని బుద్ధ విహార్‌లో కోటి రూపాయలతో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి హామీ ఇవ్వడం జరిగిందని, రూ.30 లక్షలు ఇదివరకే విడుదల చేశామని, మరో 30 లక్షలను త్వరలో విడుదల చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భీంరావ్, దాదాసాహెబ్, దుర్గం శేఖర్, రఘునంద్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సంఘం నాయకులు

జాతీయ పతాకాలను బుక్ చేసుకోవాలి

ఆదిలాబాద్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాకాలను పోస్టల్ ద్వారా బుక్ చేసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో పోస్టల్‌శాఖ అధికారులు ఎమ్మెల్యే జోగు రామన్నకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని గురించి వివరించారు. ఎమ్మెల్యేకు పోస్టల్ అధికారులు జాతీయ జెండా అందజేశారు. ఉమ్మడి జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్. అనిల్ కుమార్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్, సుజిత్, ఎస్కేరెడ్డి, జమీల్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

బోథ్: యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పోతారెడ్డి, కార్యదర్శి బత్తుల రమేశ్‌లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం ఇన్‌చార్జి పసుల చంటి, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్ రెడ్డి, కార్యదర్శి గుడాల అనీష్, అరుణ్ రెడ్డి, అబ్రార్, రహీమోద్దీన్, శేఖర్, శంకర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 36వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడు కిషోర్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం కేబీ ప్రాంగణంలోని కుమురంభీం విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కలీం, పుర్కా బాపురావు, తదితరులు పాలొన్నారు.

ఘనంగా ‘క్విట్ ఇండియా’ దినోత్సవం

ఆదిలాబాద్‌టౌన్: శాంతినగర్‌లోని దివంగత మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి నివాసంలో క్విట్ ఇండియా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ జెండా ఆవిష్కరించారు. అలాగే ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, కాంగ్రెస్ నాయకులు భరత్ వాగ్మారే, దిగంబర్‌రావు పాటిల్, శ్రీకాంత్ రెడ్డి, రూపేష్ రెడ్డి, నగేశ్, అర్బాత్ ఖాన్, ఆనంద్ రావు, భూపెల్లి శ్రీధర్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఇంద్రవెల్లి: కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వెడ్మ భొజ్జు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. బీఆర్‌ఎస్ పాలనను భూస్థాపితం చేసేందుకు ముందుండి పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, సోన్‌కాంబ్లే జితేందర్, సోమసే వెంకట్‌రావ్, భగవాన్, ఆత్రం కల్యాణ్, చహకటి మానిక్‌రావ్ పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

ఇచ్చోడ: మండలంలోని కోకస్‌మాన్నూర్‌లో బుధవారం పశువైద్యాధికారి గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశు పోషకులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: గ్రామాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, పశువైద్యాధికారి దూద్‌రామ్ రాథోడ్ అన్నారు. బుధవారం మండలంలోని పల్లి (బి) గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. నెల రోజుల పాటు పశువైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ యశోదబాయి, గంగన్న, సంజీవ్, గంగాధర్ పాల్గొన్నారు.

బోథ్: మండల వ్యాప్తంగా పశువులకు గాలికుంటు టీకాలు వేయడం ప్రారంభమైంది. బుధవారం కౌఠ(బి) గ్రామంలో గాలికుంటు టీకాలను వేశారు. 10న ధన్నూర్(బి), 11న బోథ్, 12న పొచ్చెర, రఘునాథ్‌పూర్, 14న మర్లపెల్లి, కంటెగాం, బాబెర, 15న పార్డి (బి), పార్డి (కె), 16న చింతలబోరి, వజ్జర్, 17న ఘన్‌పూర్, గుర్రాలతండా, గుట్టపక్కతండా, కోట(కె) గ్రామాల్లో టీకాలు వేయనున్నట్లు సిబ్బంది తెలిపారు.